తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, అక్టోబర్ 13, 2025 | సంపుటి-1 సంచిక-301 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily




# కార్యకర్తల నిర్ణయమే ఫైనల్

- జిల్లా అధ్యక్ష పదవికి ప్రతి కార్యకర్త దరఖాస్తు చేసుకోవచ్చు
- 10 రోజులపాటు అభిప్రాయ సేకరణ
- నియోజకవర్గాల్లో పర్యటించి ఏఐసిసికి నివేదిక అందిస్తాం
- మండల, బ్లాక్, గ్రామ, స్థాయి కమిటీల ప్రక్షాళన కూడా చేపడతాం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాం
- సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ గా నియమించడం ఆనందంగా ఉంది
- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తా
- ఏఐసీసీ అబ్జర్వర్ జరిత

వివరాలు 4లో

## కష్టపడ్డ వారందరికీ గుర్తింపునిస్తాం



- అందరి ఆమోదయోగ్యంతోనే డిసిసి ఎన్నిక
- నేతల అభిప్రాయాలను పిసిసి కి నివేదిస్తాం
- అన్ని వర్గాలకు మేలు చేసేలా కమిటీలుంటాయి
- ఏఐసీసీ అబ్జర్వర్ జ్యోతి రౌతేలా

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల అభిప్రాయమే ఫైనలని ఏఐసీసీ అబ్జర్వర్ జరిత అన్నారు. ఆదివారం సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షట్కర్, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి ఏఐసిసి అబ్జర్వర్ జరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల లాగా కాదని, కిందిస్థాయి కార్యకర్త అభిప్రాయమే ఫైనల్ అని అన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి, ప్రతి కార్యకర్త దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆదివారం మెదక్ లో డిసిసి అధ్యక్షుడి ఎంపికకు సంబంధించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అధ్యక్షతన పీసీసీ కోఆర్డినేటర్లు అహ్మద్ నసీర్, వరలక్ష్మి, జగదీశ్వర్ రావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో కష్టపడ్డ వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని, ఒక్కొక్కరికి ఒక్కోసారి అవకాశాలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఆమోదయోగ్యం తోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు (డిసిసి) నియామకం ఉంటుందన్నారు.

సంగారెడ్డి ప్రతినిధి, మెదక్ ప్రతినిధి,(సిరి న్యూస్)



# కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం

## ఇంటింటికీ బాకీ కార్డు పంపిణీ చేస్తాం

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- మెదక్ స్థానం నుండి పోటీలో ఉంటా
- అధిష్ఠానంపై నమ్మకం ఉంది
- ప్రజలకిచ్చిన హామీలు అమలుచేసే వరకు ఉద్యమిస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరు
- మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి
- నిజాంపేటలో 'బాకీ కార్డు' విడుదల చేసిన బీఆర్ఎస్ లీడర్లు

3



# పల్స్ పోలియో విజయవంతం

- మొదటి రోజు 97.11 శాతం
- పోలియో చుక్కల మందు స్టాక్ లేదంటూ ప్రచారం అవాస్తవం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలి
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

2

# ప్రాణం తీసిన పోలియో డ్రాప్స్?

## పల్స్ పోలియో వికటించి మూడు నెలల బాబు మృతి!

- భీమ్రా గ్రామంలో ఘటన
- ప్రభుత్వ ఆసుపత్రి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం
- పోలియో డ్రాప్స్ వేసిన 20 నిమిషాలకే బాలుడు మృతి..
- రోధించిన తల్లిదండ్రులు
- పోలియో చుక్కల వల్ల చనిపోలేదు..
- 50 బూతుల్లో పోలియో వ్యాక్సిన్ ఇచ్చాం
- ఎక్కడ కూడా ఇలాంటి సంఘటన జరగలేదు
- సిబ్బంది అందరూ నైపుణ్యం చెందిన వారే
- కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నాగమణి



3

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి,మండల్ పరిధిలోని భీ మ్రా గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప ల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించిన కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు అందరికీ వేసినట్టే ఓ బాబుకు కూడా పోలియో చుక్కలు వేసిన సిబ్బంది. ఏమైందో ఏమో కానీ ఆ బాబుకు అవే చివరి చుక్కలు అయ్యాయి. బాబుకు పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే ఆ బాబు తనువు చాలించాడు.. ఈ సంఘ టన కంగ్టి మండలం భీమ్రాలో చోటుచేసుకుంది. మృతి చెందిన శిశువును నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం తర్వాత వచ్చే నివేదిక పైన కేసు ఆధారపడి ఉంటుందని పోలీసులు తెలిపారు.

నారాయణఖేడ్, (సిరి న్యూస్)

# పల్స్ పోలియో విజయవంతం

- మొదటి రోజు 97.11 శాతం
- పోలియో చుక్కల మందు స్టాక్ లేదంటూ ప్రచారం చేయడం అవాస్తవం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** పల్స్ పోలియో చుక్కల మందు వేసే మొదటిరోజు కార్యక్రమం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇచ్చిన వివరాలు ప్రకారం జిల్లాలో 191668 మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలు ఉండగా 186147మంది పిల్లలకు ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. 97.11 శాతం మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు మొదటిరోజు వేసినట్లు కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583 మంది, అంగన్వాడీ సిబ్బంది 1505, మంది ఆశా వర్కర్లు 904, పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో స్టాక్ లేదనడంలో వాస్తవం లేదు అమీన్పూర్ మండలం, మున్సిపాలిటీ పరిధిలో లో పోలియో చుక్కల మందు స్టాక్ లేదంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంచనా వేసిన దానికంటే 1500 డోసుల పోలియో చుక్కల మందు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో కంటే ఈసారి 60 సెంటర్లు అదనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 528 మంది పిల్లలకు అదనంగా పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సోమవారం మంగళవారం రెండు రోజులు లో 100 శాతం పోలియో చుక్కలు వేసేలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

- సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావిణ్య
- వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి అభివృద్ధి చెందింది..
- మెడికల్ కళాశాల వచ్చాక చాలా మార్పులు వచ్చాయి
- తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలి
- టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్): ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టింద న్నారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవం తమైనది అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99శాతం పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం చేయాలి

జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ప్రారంభించిన తర్వాత వైద్య ఆరోగ్య సేవల పరంగా ఎంతగానో మార్పు వచ్చిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పల్స్ పోలియో చుక్కలు, చిన్నపి ల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారిణి డాక్టర్ నాగ నిర్మల, జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శశాంక్, ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ప్రాణం తీసిన పోలియో డ్రాప్స్?



- పల్స్ పోలియో వికటించి మూడు నెలల బాబు మృతి!
- భీమ్రా గ్రామంలో ఘటన
- ప్రభుత్వ ఆసుపత్రి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం
- పోలియో డ్రాప్స్ వేసిన 20 నిమిషాలకే బాలుడు మృతి..
- రోధించిన తల్లిదండ్రులు
- పోలియో చుక్కల వల్ల చనిపోలేదు..
- 50 బూతుల్లో పోలియో వ్యాక్సిన్ ఇచ్చాం
- ఎక్కడ కూడా ఇలాంటి సంఘటన జరగలేదు
- సిబ్బంది అందరూ నైపుణ్యం చెందిన వారే
- కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నాగమణి

**నారాయణఖేడ్ అక్టోబర్ 12 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి,మండల్ పరిధిలోని భీమ్రా గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించిన కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు అందరికీ వేసినట్టే ఓ బాబుకు కూడా పోలియో చుక్కలు వేసిన సిబ్బంది. ఏమైందో ఏమో కానీ ఆ బాబుకు అవే చివరి చుక్కలు అయ్యాయి. బాబుకు పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే ఆ బాబు తనువు చాలించాడు..ఈ సంఘటన కంగ్టి మండలం భీమ్రాలో చోటుచేసుకుంది. బాలుని తల్లి మాట్లాడుతూ ఊర్లో పోలియో చుక్కలు వేసుకుని ఇంటికి వచ్చామన్నారు. అంతలోపే వాంతులు చేసుకోవడం, గుక్క పట్టి ఏడవడం మొదలు పెట్టాడని బాలుని తల్లి తెలిపింది. కళ్ళు తెల్లగా చేయడం, కాళ్లు చేతులు విలవిలా కొట్టుకుని కళ్ళ ముందే చనిపోయాడని ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. ఆ తల్లికి ఈ పోలియో చుక్కలే తన బిడ్డకు చివరి చుక్కలు అవుతాయని తెలియలేదు కానీ కళ్ళ ముందే కొడుకు చనిపోవ డంతో ఏం చేయాలో ఆ తల్లికి అర్థం కాలేదు. ఉన్నగా నున్న ఒక్క కొడుకు కళ్ళముందే విగాత జీవిగా పడి చనిపోవడంతో ఆ తల్లి తండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది. మృతి చెందిన శిశువును నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం తర్వాత వచ్చే నివేదిక పైన కేసు ఆధారపడి ఉంటుందని పోలీసులు తెలిపారు.

## పోలియో చుక్కల వల్ల చనిపోలేదు..

ఈ విషయంపై కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నాగమణి నీ వివరణ కోరగా.. వ్యాక్సిన్ వల్ల మరణించ లేదని కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నాగమణి మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం వేశారని ఎక్కడ కూడా ఇలాంటి సంఘటన జరగలేదన్నారు. మా సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది. ఒక వైల్స్ బాటిల్ కు 18 మందికి వేషమన్నారు. సిబ్బంది అందరూ నైపుణ్యం చెందిన వారే ఉన్నారని ఎక్కడ కూడా ఇలాంటి సంఘటన జరగలేదని ఇది మాత్రం దురదృష్ట కారమని ఆమె అన్నారు. కంగ్టి పరిధిలో 50 బూతుల్లో పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది కానీ ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదన్నారు. ఇప్పటివరకు 103 మంది పిల్లలకు వేశామన్నారు. అందులో ఏ ఒక్కరు కూడా కంప్లైంట్ రాలేదని అందరూ బాగానే ఉన్నారన్నారు. ఇది ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ వ్యాక్సిన్ మాత్రం పిల్లలకు తప్పకుండా వేసుకోవాలని ఆమె కోరారు. చిన్నారి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పాలు సంఘాల నాయకులు నారాయణఖేడ్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు కలగజేసుకొని వారి ధర్నాలు విరమింప చేశారు







# కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం

### మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట (మెదక్), అక్టోబర్ 12(సిరిన్యూస్):** అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని వంజర సంఘంలో మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ సైనికులు ఈ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలని దిశా నిర్దేశం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచులు గోపరి నరసింహులు, అరుణ్ కుమార్, అనుష లక్ష్మి నరసింహులు, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి బాల్‌రెడ్డి, కల్వకుంట, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్ రెడ్డి, బాపురెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు దుర్గయ్య నరేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘ స్వామి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెలమేటి నాగరాజు, నాయకులు లచ్చపేట రాములు, మల్లేశం, సోమ్లా నాయక్, సుభాష్ నాయక్, ఎల్లం, యాదవ్ మండల నాయకులు, BRSV నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## అధిష్టానంపై నమ్మకం ఉంది...

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల అండ, మద్దతుతో నే తాను ఎదిగానని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్టానం సైతం తనకు మాట ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకుంటుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. అధిష్టానం తనకు న్యాయం చేస్తుందని, ఆ మేరకే తాను పనిచేసుకుపోతున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలబడుతూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నానని, వారి అభీష్టం మేరకే తాను రంగంలో ఉండనున్నట్లు తెలిపారు.







- జిల్లా అధ్యక్ష పదవికి ప్రతి కార్యకర్త దరఖాస్తు చేసుకోవచ్చు
- 10 రోజులపాటు అభిప్రాయ సేకరణ
- నియోజకవర్గాల్లో పర్యటించి ఏఐసిసికి నివేదిక అందిస్తాం
- మండల, బ్లాక్, గ్రామ, స్థాయి కమిటీల ప్రక్షాళన కూడా చేపడతాం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాం
- సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ గా నియమించడం ఆనందంగా ఉంది
- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తా
- ఏఐసీసీ అబ్జర్వర్ జరిత

# కార్యకర్తల నిర్ణయమే ఫైనల్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల అభిప్రాయమే ఫైనలని ఏఐసీసీ అబ్జర్వర్ జరిత అన్నారు. ఆదివారం సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షట్కర్, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి ఏఐసిసి అబ్జర్వర్ జరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల లాగా కాదని, కిందిస్థాయి కార్యకర్త అభిప్రాయమే ఫైనల్ అని అన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి, ప్రతి కార్యకర్త దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పార్టీ పరంగా కార్యకర్తలే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల అభిప్రాయం కూడా తీసుకుంటామని తెలిపారు. 10 రోజులపాటు గ్రామస్థాయి నుండి, మండల స్థాయి, బ్లాక్ స్థాయిలలో అభిప్రాయ సేకరణ చేసి, అందరి దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గాల్లో పర్యటించి ఏఐసిసికి నివేదిక అందిస్తామన్నారు. జిల్లా అధ్యక్ష ఎన్నిక తర్వాత మండల, బ్లాక్, గ్రామ, స్థాయి కమిటీల ప్రక్షాళన కూడా చేపడతామన్నారు. అనంతరం దరఖాస్తు ఫారాన్ని రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంఘటన సృజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ గా తనను నియమించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు తనకు అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, తోపాజి అనంత కిషన్, రామ్ రెడ్డి, జార్జ్, ఆంజనేయులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారందరికీ గుర్తింపునిస్తాం

- అందరి ఆమోదయోగ్యంతోనే డిసిసి ఎన్నిక
- నేతల అభిప్రాయాలను పిసిసి కి నివేదిస్తాం
- అన్ని వర్గాలకు మేలు చేసేలా కమిటీలుంటాయి
- ఏఐసీసీ అబ్జర్వర్ జ్యోతి రౌతేలా



**మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్ :** కాంగ్రెస్ లో కష్టపడ్డ వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని, ఒక్కొక్కరికి ఒక్కోసారి అవకాశాలు వస్తాయని ఏఐసీసీ అబ్జర్వర్ జ్యోతి రౌతేలా తెలిపారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఆమోదయోగ్యం తోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు (డిసిసి) నియామకం ఉంటుందన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతోనే తాము క్షేత్ర స్థాయిలో పర్యటించి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్లో డిసిసి అధ్యక్షుడి ఎంపికకు సంబందించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అధ్యక్షతన పీసీసీ కోఆర్డినేటర్లు అహ్మద్ నసీర్, వరలక్ష్మి, జగదీశ్వర్ రావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి రౌతేలా మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఏఐసీసీ సూచన మేరకు డిసీసీ అధ్యక్షులు నియామకం కోసం ప్రత్యేక అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. నియమించిన కమిటీ ఆయా మండల, బ్లాక్, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గాలు బ్లాక్ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. డీసీసీ ల నియామకంలో పారదర్శకంగా పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఇందులో ముఖ్యంగా బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రా యంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఎవరైతే బాగుంటారు అనే అభిప్రాయాన్ని కార్యకర్తల వద్ద నుంచి తీసుకున్నట్లు వివరించారు. అందరి అభిప్రాయం తీసుకున్న తర్వాత వారికి సంబంధించిన పేర్లను పీసీసీకి అందజేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల డిసిసి కోసం అభిప్రాయం సేకరించిన వారి పేర్లను పీసీసీకి అందిస్తే వారు ఏఐసీసి కి పంపిస్తారని, అక్కడ అధ్యక్షుడి నియామకం ప్రకటిస్తుందని చెప్పారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని నేతల అభిప్రాయాలు ప్రధానంగా తీసుకుంటామని వెల్లడించారు. ఒక వర్గానికి కాకుండా అన్ని వర్గాలు మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయన్నారు.ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పదవి ఆశిస్తున్న వారి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఎఐసిసి అభిప్రాయ సేకరణతోనే అధ్యక్షులు నియామకం చేపడుతుందని, ఇదంతా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఏ ఒక్కరి ప్రమేయం లేకుం డా అందరూ అభిప్రాయంతోనే డిసీసీలను నియామకం చేయడం వల్ల పార్టీ మరింత బలోపితమయ్యే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మెదక్‌తో పాటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో కూడా ఇదే విధానంలో అభిప్రాయ సేకరణ తీసుకుంటున్నట్లు వివరించారు. డిసిసి పదవి ఆశించేవారు వారి పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పీసీసీకు పంపిస్తామని చెప్పా రు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారందరికి అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత తమ పై ఉందన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి,కాంగ్రెస్ రాష్ట నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావ్,మ్యాడమ్ బాలకృష్ణ, మహిళా డిసిసి అధ్యక్షురాలు వర లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరుశురామ్ గౌడ్, శ్రీనివాస్ చౌదరి, ప్రశాంత్ రెడ్డి, ఉప్పల రాజేష్, హాఫిజ్, రమేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి దయా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి



- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్
- కొల్చారం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**కొల్చారం అక్టోబర్ 12 (సిరి న్యూస్)** : నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుచూపులేనా?

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఎప్పుడో?
- అధికారులు స్పందించి త్వరగా ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్



**వెల్దుర్తి అక్టోబర్ 12, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల లో ని కొన్ని గ్రామాలలో వరి కోతలు మొదలు కావడంతో రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను రైతన్న కాపాడుకోవాలి కాబట్టి ధాన్యం కేంద్రాలు తొందరగా ప్రారంభించక పోతే ఏదైనా తుఫాను ఏర్పడి వర్షాలు పడి ధాన్యం తడిసి ముద్ద కాకముందే, అధికారులు స్పందించాలని రైతన్నలు కోరడం జరిగింది. తొందరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే, రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోవడం జరుగుతుందని. రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి అధికారులు స్పందించి త్వరగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని గ్రామస్తులు, రైతులు, కోరుచున్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



**వెల్దుర్తి అక్టోబర్ 12, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం దామరంచ అడవి ప్రాంతంలో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం అందడంతో వెల్దుర్తి మండల ఎస్సై రాజు తన సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. దీంట్లో సుమారు 10 మంది వరకు ఉన్నారని, పోలీస్ సిబ్బంది వచ్చే విషయాన్ని పసిగట్టిన జూదరులు అందులో నుంచి కొంతమంది తప్పించుకోగా , మిగతా వారిని, అలాగే అక్కడ ఆడుతూ పట్టుపడ్డ నగదు రూపాయలు మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల నగదు, 5 బైకులు, 8 సెల్ ఫోన్లు, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. అలాగే అక్కడినుండి తప్పించుకున్న వ్యక్తుల కోసం గాలింపు చేపట్టినట్టు కూడా తెలిపారు.

# జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

- కాళ్ళకల్ లో త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచారం




**మనోహరాబాద్, అక్టోబర్ 12. సిరి న్యూస్:** ప్రతి ఇంట్లో జ్ఞాన జ్యోతి వెలుగులు వెలగాలనే ఉద్దేశంతో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు సి.హెచ్. గిరి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని కల్లకల్ గ్రామంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని తోటి శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తారని తెలిపారు. దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని, అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తికి గుర్తింపు గా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లు ను మానవ శరీరం తో పోలిస్తే ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంటుందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యమనీ అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయం గా మారుతుంది అని చెప్పారు. కార్యక్రమం లో సభ్యులు నరసింహాచారి, మధు , మహేష్, పాపిరెడ్డి, శ్రీనివాస్, పవన్, సుధీర్,భాస్కర్, వెంకటస్వామి, పద్మ, చంద్రకళ, ప్రియ, నాగమణి, ఉమ, లక్ష్మి లు పాల్గొన్నారు.

# కుళ్లిపోయిన వరి పంట, పత్తి



**చిలిపి చెడు అక్టోబర్ 12 (సిరి న్యూస్)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సింగూర్ ప్రాజెక్టు వరదకు మంజీరా నది పరివాహక ప్రాంతాలలోని గంగారం, అజ్జమరి,బండ పోతుగల్, చిలిపి చెడు, మండలంలోని కౌలుకు తీసుకున్న చండూర్ గ్రామానికి చెందిన మన్నె వెంకటేశం 30 ఎకరాలు వరి పంటలు కుళ్లిపోయాయి మండలంలోని రైతులు ఆ పొలాలను చూసి ఆవేదన చెందుతున్నారు పంట చేతికి రాకుండా పోయిందని వాపోతున్నారు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. రైతులను

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**చిలిపిచేడ్, అక్టోబర్ 12 (సిరి న్యూస్)** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను ఇలియాస్ రెడ్డి. హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం చిలిపిచేడ్ మండలంలోని మెదక్ టు జోగిపేట ప్రధాన రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వాహనాలకు సరైన రికార్డు లేకపోవడం పెండింగ్ చలానాలు తదితరాలు పరిశీలించారు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని చలానాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిబ్బంది హెచ్చరించారు.



# పంట పొలాల్లో పందుల స్వైర విహారం



**చిలిపిచేడ్, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం ఫైజాబాద్, అజ్జమరి పలు గ్రామాలలో మంజీర నది ప్రవహించడంతో వరి పంట కుళ్లిపోయింది. అంతే కాకుండా మంచిగా ఉన్న వరి పంటను ఊర్లో ఉన్న పందులు నాశనం చేస్తున్నాయి. పలువురు రైతుల చేతికి వచ్చిన పంటను పందులు పలుమార్లు నాశనం చేశాయి దీంతో గ్రహించిన రైతులు రైతు సంఘం నాయకులు తక్షణమే పందుల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. పందుల యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులకు జరిగిన పంట నష్టాన్ని వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం



- వైభవంగా కొనసాగు తున్న మహోత్సవాలు
- పోచమ్మ తల్లి గుడి నిర్మాణ దాత తునుకుంట్ల ఆదినా రాయణ
- ముఖ్యఅతిథిగా తాజా మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి
- అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు

**గుమ్మడిదల రూరల్ , అక్టోబర్ 12 ( సిరి న్యూస్ ) :** గ్రామంలో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు ఆదివారం గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయం మహోత్సవం విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తాజా మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు అనంతరం అమ్మవారికి పూజలు పూర్ణాహుతి కలశ సమర్జనం కార్యక్రమాలు ఉదయం నుండి ఆలయంలో పూజలు హోమాలు నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు సోమవారం జరుగును కార్యక్రమం అమ్మవారికి భజన కార్యక్రమం మంగళవారం అమ్మవారికి బండ్లు బోనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు పోచమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా యట నర్సింలు కుటుంభ సభ్యులు దాతగా నిలిచారు టెంటు సామాగ్రి ఇతర సౌకర్యాల వసతులకు దాతగా మాజీ ఎంపీటీసీ జంగా మంజుల శివకుమార్ దాతగా బహుకరించారు...



# ఆలయ పునః నిర్మాణ పనులను పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరి న్యూస్)** సదాశివపేట పట్టణంలోని 8వ వార్డ్ హనుమాన్ నగర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వీరాంజ నేయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులను పర్యవేక్షించిన టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి. అలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యానా రాయణ, చాట్ల సిద్దన్న ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ , ఈశ్వర మార్కండేయ మందిర దర్మకర్త వెంకన్న లడ్డు, మాజీ కౌన్సిలర్ గుండు రవికుమార్,మాజీ PACS చైర్మన్ గడీల అశిరెడ్డి, కొడురి శరథ్ చంద్ర, విరన్న స్వామి, బిట్ల ప్రేమ్ కుమార్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నిండైన జీవితానికి రెండు చుక్కలు

**ఆందోల్ అక్టోబర్ 12 (సిరిన్యూస్) :** ఆదివారం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 10,వార్డ్లో , మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్, పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా విజయవంతం అయిందని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసిన అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలం దరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు సన్నీ లియోన్ చేసుకోవాలని ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ పట్లోల్ల రేఖ ప్రవీణ్ అన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, శిరీష,తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా మేడి సతీష్ రావు



**మెదక్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** పిఆర్టియు టీఎస్ మెదక్ జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా మేడి సతీష్ రావును జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసం దర్భంగా మేడి సతీష్ రావు మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరించడానికి తన వంతు కృషి చేస్తూ.. సంఘాన్ని బలోపేతం చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షంగౌడ్, ఎన్నికల అధికారులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మానయ్య,కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట జిల్లా మండల శాఖ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కొల్చారం అక్టోబర్ 12 (సిరి న్యూస్) :** నాలుగు రోజుల క్రితం దిశకర వాహనంపై ప్రయాణిస్తూ పోతం శెట్టిపల్లి దర్గా వద్ద తీవ్ర గాయాలు కావడంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఘనాపూర్ గ్రామానికి చెందిన మంగలి దుర్గాప్రసాద్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతునికి భార్య ప్రత్యూష ఉండగా ముసలి మంగలి స్వర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు

## అత్యాచారానికి గురై చికిత్స పొందుతున్న మహిళ మృతి

**కొల్చారం అక్టోబర్ 12 ( సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ సమీపంలోగిరిజన ఓ మహిళ హత్యయత్నానికి గురైన ఘటన అందరికీ విధితమే చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించిగా శనివారం రాత్రి ఆమె మృతి చెందినట్లు కొల్చారం పోలీసులు తెలిపారు మృతురాలు మెదక్ మండలం జనకంపల్లి తాండకు చెందిన కాట్రూట్ కమల గా గుర్తించారు ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏఐసీసీ మెదక్ అబ్జర్వర్ జ్యోతి రోటేలాని

# కలిసిన చేగుంట కాంగ్రెస్ నాయకులు



**చేగుంట అక్టోబర్ 12,సిరి న్యూస్:** మెదక్ లో జరిగినటువంటి డిసిసి అధ్యక్షత పదవి గురించి విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన ఏ ఐ సీసీ మెదక్ జిల్లా అబ్జర్వర్ జ్యోతి రోటేలా ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ పాక్స్ ఛైర్మెన్ రెడ్డిపల్లి తాడేం వెంగళరావు,మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరీ శ్రీనివాస్, యువజన అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బాలనరసయ్య, జింక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## నేడు లక్ష్మీ కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం 13వ తేదీన సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన నేడు లక్ష్మీ కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలుఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్‌స్వామి ఆధ్వర్యంలో సృష్టిస్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వ హించనున్నారు.

# గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన చంద్రం కృష్ణ గౌడ్



- సొంత నిధులతో బోరు మోటారు అందజేత
- గ్రామాభివృద్ధికి కృషి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణా గౌడ్

**కౌడిపల్లి అక్టోబర్ 12 ( సిరి న్యూస్):** కౌడిపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులు గా మిషన్ భగీరథ నీరు రాకపో వడంతో గ్రామ ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో నీటి సమస్య తీవ్రత కావడంతో సమస్య తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ తన సొంత నిధులతో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ,గ్రామ పెద్దల సమక్షంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బోరుబావిని వేయించాడు. అలాగే మోటారు ను గ్రామ పెద్దల సమక్షంలో బిగించి ప్రారంభించారు. పక్కనే వున్న రెండు మంచి నీటి ట్యాంకులు నింపి గ్రామానికి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .నీటి సమస్య ను పరి ష్కరించిన చంద్రం కృష్ణా గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు చిలుముల వెంకటేశ్వర రెడ్డి ,చిలుముల చిన్న చిన్నం రెడ్డి, మాటూరి శాకయ్య , చంద్రం కృష్ణా గౌడ్ ,చంద్రం దుర్గా గౌడ్ , కొడ శ్రీనివాస్ గుప్త ,పుండరీకం గౌడ్ ,సత్య నారాయణ గౌడ్ , కుర్మా లక్ష్మణ్ ,వెంకటేష్ గుప్త , రమేష్ గౌడ్ ,మాక్సుల్ , వీరేశ్ గౌడ్ , వడ్ల కిష్టం ,కరొబార్ ఎల్లం , గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ మహా సభలను జయప్రదం చేయండి

- సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ



**టేక్మాల్, అక్టోబర్ 12 (సిరి న్యూస్)** :డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ జిల్లాలో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం టేక్మల్ మండలంలోని ఎల్లుపేట లో గ్రామ పంచాయతీ కార్మికుల ముఖ్యనాయ కులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో డిసెంబర్ 7,8,9 తేదీలలో రాష్ట్ర మహాసభలు జరుగు తున్నవి అని తెలిపారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభ మన జిల్లాలో జరగడం సంతోషమన్నారు.ఈ మహాసభలలో గత 3 సంవత్స కాలంలో కార్మిక వర్గం చేసిన పోరాటాలు చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తున్నారు. మెదక్ జిల్లా,మెదక్ పట్టణం లో జరిగే మహాసభలకు కార్మికులు ,ప్రజానీకం అందరూ ఆర్థిక ,హార్దిక సహాయ సహకారాలను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మల్లేశం, సాయిలు , రాములు,ఆంజనేయులు, మల్లయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు..

# అనుమతి తప్పనిసరి

- నిబంధనల మేరకు బాణాసంచా విక్రయాలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**మెదక్, అక్టోబర్12 (సిరి న్యూస్)** ః దీపావళి పండుగ సందర్భంగా మెదక్ జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పద లచిన వ్యాపారులు తమ సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవల సిందిగా జిల్లా పోలీస్ అధికారి డీ.వి. శ్రీని వాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారి పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



**టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు**

- టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి.
- ఆ ప్రదేశానికి సంబంధించి NOC సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలి.
- ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.
- జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.
- తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి.
- పూర్తి వివరాలతో కూడిన దర ఖాస్తును సంబంధిత DSP గారి కార్యా లయంలో సమర్పించాలి.

# నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు



**కౌడిపల్లి అక్టోబర్ 12 ( సిరి న్యూస్ )** మెదక్ జిల్లాలో ప్రసిద్దిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మ వారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**చిన్న శంకరంపేట అక్టోబర్ 12 (సిరి న్యూస్):** క్రీడల వల్ల మానసికోల్లాసం శారీర ధృడత్వం కలుగుతుందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శంకరంపేట మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం ప్రీమియం లీగ్ సీజన్ 5 నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి క్రికెట్ ను వీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామాలలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. మంచి ప్రదర్శన కనబరచి రాష్ట్ర, దేశ



స్థాయి క్రికెట్ లోకి సెలెక్ట్ అయి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు మంచాల.లక్ష్మణ్, సుంకరి కుమార్ గౌడ్, పూలపల్లి. యాదగిరి, బండెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్ కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అంద. కొండల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ తదితర నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేసే వారికి ఆహారం అందజేత



**సదాశివపేట, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :** సదాశి వపేట పట్టణంలో ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిస్తున్న 45 పోలియో కేంద్రలలో ఆశ వర్కర్స్ కి , వైద్యులకు సదాశి వపేట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఫుడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ మాట్లాడుతూ సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల ఎటువంటి అనారో గ్యాలకు గురికాకుండా ఉంటారన్నారు. పట్టణంలోని అన్ని పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేవారికి ఆహారం అందించడం పట్ల చాలా సంతోషపరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తనయులు తమ మిత్రబృందం ద్వారా ఆహార పదార్థాలను అందించడం జరిగింది.

# అధిష్టానం నిర్ణయమే ఫైనల్



- జిల్లా అధ్యక్షుడు గా ఎవరిని నియమించిన కలిసి పనిచేస్తాం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం
- నీలం మధు ముదిరాజ్
- బూత్, బ్లాక్ స్థాయిలో అభిప్రాయ సేకరణ
- సంగారెడ్డిలో ఏఐసీసి అబ్జర్వర్ మీడియా సమావేశం, "అభిప్రాయ సేకరణ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడిగా అధిష్టానం ఎవరిని నియమించిన వారితో కలిసి పనిచేస్తామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ రెడ్లస్ ఇన్ బాంక్వెట్ హాల్ లో ఆదివారం డిసిసి అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి ఏఐసీసీ సెక్రటరీ, సంగారెడ్డి అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం, అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కర్, పీసీసీ అబ్జర్వర్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, వివిధ కార్పోరేషన్ల చైర్మన్ లతో కలసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఏఐసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం ప్రత్యేక అబ్జర్వర్లను నియమించి అభిప్రాయ సేకరణ జరుపుతున్నారని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని పేర్కొన్నారు అక్కడ ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. సంగారెడ్డి డిసిసి అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన సంపూర్ణ సహకారం అందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జీలు, మండల, టౌన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఏఐసీసీ సెక్రటరీ జరితని కలిసిన పర్స శ్యామ్ రావు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన నియామక ప్రక్రియలో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్‌గా హాజరైన ఏఐసీసీ సెక్రటరీ జరిత ని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రముఖ హోటల్‌లో జరిగిన జిల్లా కాంగ్రెస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లు పాల్గొని జరిత ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, స్థాయిలో కమిటీల పునర్వ్యవస్థీకరణ, రాబోయే ఎన్నికలకు పార్టీ వ్యూహంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టియుసీ అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మావిన్ గౌడ్, సదాశివపేట కౌన్సిలర్ అరుణ్, తెల్లాపూర్ నాయకులు అరుణ్ గౌడ్, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



**అమీన్ పూర్, అక్టోబర్ 12, (సిరిన్యూస్)** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో కృషి చేస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ఆర్.ఆర్ హోమ్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అనాథ వ్యక్తి మృత దేహానికి అంత్యక్రియలు



**పటాన్ చెరు, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న సుమారు 45 ఏళ్ల అనాథ వ్యక్తి మరణించగా, ఆ మృత దేహానికి తెలియని శవానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏం డీ ఆర్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. మానవతా విలువలకు ప్రతీకగా, సమాజ సేవలో అగ్రగామిగా నిలిచే ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి. అనాధలకు దహన సంస్కారాలు, పేద కుటుంబాలకు నిత్యావసరాలు, విద్యార్థులకు విద్యా సహాయం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో నిరంతరం ముందుండి సేవలందిస్తున్న ఎం డీ ఆర్ ఫౌండేషన్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ బరిలో యువ కిరీటం?



- ఆశీర్వదించండి అండగా ఉంటా
- స్థానిక సమరానికి సై
- ప్రజల బతుకు బాగుకోసం
- మీ కష్టాలని నా భుజాన వేసుకుంటా
- నేరడి గుంట ప్రతి ఇంటికి అండగా ఉంటా
- ఒగ్గు సాయికిరణ్ యాదవ్

**ఆందోల్ అక్టోబర్12 (సిరి న్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ నేరడిగుంట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని ఒగ్గు సాయికుమార్ యాదవ్ అన్నారు. బతుకమ్మ, సంబరాలలో నన్ను అక్క చెల్లెమ్మలు ఆదరించారు అలాగే ఇప్పుడు వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఎన్నో మన గ్రామంలో అభివృద్ధికై తోడుంటానని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించిన ప్రతి అక్క చెల్లెమ్మలకు అన్నలకు నా యొక్క ధన్యవాదాలు అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన అన్నారు. గెలిచిన తర్వాత అభివృద్ధి చేయకపోతే నిలదీసే హక్కు మీ అందరికీ ఉందని యువతకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఒగ్గు సాయికుమార్ యాదవ్ అన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం




**నారాయణఖేడ్ అక్టోబర్ 12 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణములో వాసవి క్లబ్ రాజీవ్ చౌక్ దగ్గర లైన్స్ క్లబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సంధ్యారాణి, నారాయణఖేడ్, ఎస్ ఐ శ్రీశైలం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షలు శ్రీ. మాణిక్ ప్రభు,వాసవి క్లబ్ అధ్యక్షులు సాయిబాబా, పట్టణ అధ్యక్షులు దారం కృష్ణ మూర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ జోనల్ చైర్మన్ రాజుకుమార్, మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం వెంకటాపూర్ చౌరస్తా జుకల్ తండా దర్గా వద్ద వలస వచ్చిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్, తరణి ఎం పి హెచ్ ఈ ఓ బాలియనాయక్, హెల్త్ సూపర్వైజర్ కిరణ్ సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ జట్ల. భాస్కర్, పరుశరామ్ రాథోడ్, ఏఎన్ఎం లు సత్యమని, గంగామణి, అంగన్వాడీ టీచర్స్ నాగేశ్వరి, స్వరూప, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పోలియో వ్యాధిని నిర్మూలిద్దాం




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3, 4 ల వాలంటీర్లు ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని వివిధ కూడళ్లలో ఉండి జిల్లా వైద్య ఆరోగ్య సంస్థ సహకారముతో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేసి పోలియో వ్యాధిని దేశము నుండి పారదోలదామని ప్రిన్సిపల్ తెలిపినారు. కళాశాలకు చెందిన 60 మందికి పైగా వాలంటీర్లు సంగారెడ్డి పట్టణంలో ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేసి పోలియో వ్యాధి నివారణలో భాగస్వాములు అవుతున్నారని తెలిపినారు. పోలియో వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించి వారిని చైతన్యపరిచి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతము చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని, అప్పుడే దేశము నుండి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి సాధ్యమవుతుందని తెలిపినారు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులను పాల్గొనేటట్లు చేసి వారిలో సామాజిక స్పృహను పెంపొందించుటకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే కార్యక్రమాలలో తమ వాలంటీర్లను భాగస్వాములను చేస్తున్నామని తెలిపినారు. అదేవిధంగా తమ వాలంటీర్లు రెండు రోజుల పాటు సంగారెడ్డి పట్టణంలోని ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలను వేసుకొని బాల బాలికలకు పోలియో చుక్కలను వేస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, ఇతర అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు- నూరేళ్ల జీవితం

- **తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్**




**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరి న్యూస్)** సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ చేతుల మీదుగా పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, కొన్ని రోగాలకు దూరమై ఆరోగ్యవంతంగా ఉంటారని వారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వర మందిర్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, కార్య నిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, కిరణ్ ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో పిల్లల జీవితాల్లో వెలుగు



**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :** భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాని ఆదివారం గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ చోట్లలో ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు అందరూ పోలియో చుక్కలు వేయించాలని కోరారు పోలియో లేని దేశంగా భారత దేశాని ఉంచడమే కాకుండా పిల్లల జీవితాలలో వెలుగులు నింపడమే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గుమ్మడిదల అక్టోబర్ 12 (సిరి న్యూస్ ):** పల్స్ పోలియో కార్యక్రమం గుమ్మడిదల మండలంతో పాటు పురపాలక సంఘం పరిధిలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు వేశారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నిండు జీవితాన్ని సురక్షితం చేసేందుకు రెండు చుక్కలు వేసే సమయం వచ్చినందున అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలను వేశారు. గుమ్మడిదల, కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోని గ్రామాలలో వైకల్యానికి కారణం అయ్యే పోలియో వైరస్ నుండి పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుమ్మడిదలలో డాక్టర్ మధుకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, రమేష్, ప్రతాప్ రెడ్డి , గోవర్ధనగౌడ్, కానుకుంటలో డాక్టర్ ప్రత్యూష, కుమ్మరి వెంకటేష్, నక్క వెంకటేశం గౌడ్, బాల్ రెడ్డి, వెంకటేష్, శోభ, బిక్షపతి, అంగన్వాడి టీచర్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెండు పోలియో చుక్కలతో పిల్లల జీవితాల్లో వెలుగు

- **మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు**



**ఆందోల్ అక్టోబర్ 12 (సిరిన్యూస్)** ఆదివారం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 17వార్డ్ లో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా గత 30 సంవత్సరాల పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా విజయవంతం అయిందని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99% పల్స్ పోలియో నిర్మూలన జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు సన్నీలియోన్ చేసుకోవాలని ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చిట్టిబాబు అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, చోటుఖాన్ , అడ్డు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**పటాన్ చెరు, అక్టోబర్ 12, (సిరి న్యూస్):** దేశ వ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని... చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**రాయికోడ్, అక్టోబర్12(సిరిన్యూస్):** పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చిన్నారులకు ఉచిత పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రాయికోడ్ గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ జి.నవనీత్ పాల్గొని చిన్నారులకు చుక్కల మందు వేశారు. వివిధ గ్రామాల్లో పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవనీత్ మాట్లాడుతూ ఇదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా 42 పోలియో బూత్ లల్లో 2641 చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై చిన్న చూపు తగదు




- పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ సమావేశం ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని టీ.పి.టి.ఎఫ్ ఆఫీసులో పీ.డీ.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం అని అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు 20 నెలల కాలం పూర్తయితున్నప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తూ ఆదివారం ప్రధానంగా విద్యార్థులను విద్యకు దూరం చేయాలని చూస్తున్నారు ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులను ఒకపక్క బెస్ట్ అవైలబుల్ బకాయిలు ఇవ్వక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులను స్కూళ్లకు రావద్దు అని చెప్పిన ఈ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వివరించడం సరైన తీరు కాదన్నారు. అంతేకాకుండా 8000 స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థుల బతుకులు అగోమ గోచారంగా మారిన పరిస్థితి ఉంది అయినా ఈ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్న తప్ప మరొకటి కాదు విద్యార్థులను విద్యకు తూరం చేయాలని చూడడం తప్ప మరొకటి కాదు మరోపక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కొత్త పలుకుతూ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకోవడానికి పర్మిషన్ ఇస్తూ మరోపక్క పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను నట్టేట ముంచడానికి చూస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో విద్యార్థులు బుద్ధి చెప్తారని అన్నారు తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కాలర్షిప్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధ మవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు శ్రీకాంత్, అనిల్, మౌనిక, దివ్య, ఆకాష్, సిద్ధు, అశ్విని, సోని, ఇస్మాయిల్, వాసు, సప్న, శ్రీనిధి, వాసవి, దినేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 14న సంగారెడ్డి బందుకు పిలుపు

- ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు సాయిబాషా ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నెల 14 న సంగారెడ్డి బంద్ కి పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న రాష్ట్ర బంద్ కు 22 బీసీ సంఘాలు మద్దతు సమావేశం. స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వే షన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న మంగళవారం రాష్ట్ర బంద్ జరపాలని బీసీ సంఘాలు కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ ను ఆపడం బీసీల నూట కాడి ముద్ద లాక్కోవడం మైనని ధ్వజమెత్తారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటి ఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టె ఇస్తారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాక రించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రస్నిచారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు. బీసీలను అవమానపరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని పిలుపునిచ్చారు అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత న్యాయస్థానాలు బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వరుసగా ఇస్తున్నందు న దీనికి ప్రధానంగా జడ్జీలలో బీసీ ఎస్సీ ఎస్టీలు లేకపో వడమే ప్రధాన కారణం హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీలా నియామకాల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50శాతం సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. సమయం - సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు యున్నవి. అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తివేసారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి? అని అన్నారు. రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు మెరిట్ దెబ్బ తింటుందని చేసే వాదనకు కొంతవరకు హేతు బద్ధత న్యాయం యుంది. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు మెరిట్ యుంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆశిష్ గౌడ్, మనన్, కసినిమణి, షెరా, ఫైసల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో విశ్వాసం నింపేందుకు పథ సంచాలన్




**పటాన్ చెరు, అక్టోబర్ 12 (సిరి న్యూస్):** ప్రజల్లో విశ్వాసం నింపేందుకు పతసంచాలని కార్యక్రమం చేపట్టినట్లు ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ సంపర్క్ ప్రముఖ గోల్కొండ రాఘవులు అన్నారు. ఆదివారం ఉదయం పటాన్ చెరు. లోని విజ్ఞాన భారతి పాఠశాలలో జరిగిన పథ సంచాలన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అందరిలా కాకుండా మామూలుగా సాదాసీదిగా ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వేరే సంస్థలు అయితే సంస్థలు అయితే ఫ్లెక్సీలు, అడ్వర్టైజ్మెంట్లు బోర్డులు, హంగామా తోటి కార్యక్రమాలు చేసే వారని అన్నారు. ఆర్ఎస్ఎస్ మాత్రం ఎటువంటి హంగు ఆర్భాటలు లేకుండా తన 100వ సంవత్సరం వేడుకలు చేసుకుం టుందని చెప్పారు. ఈ సంస్థ ఆలోచనతో పాటు ఆవేదన దిశ గా పయ నిస్తుందని అన్నారు. గతంలో ఆవేశంతో స్థాపించిన ఏ సంస్థ కూడా ముందుకు సాగలేదని అన్నారు. కొద్దిమంది తో స్టార్ట్ అయిన ఈ సంస్థ నేడు లక్షల మంది సభ్యులు సభ్యులను సొంతం చేసుకుందన్నారు. భారతదేశంలో సనాతన ధర్మం కోసమే ఈ సంస్థ తమ సేవలను అందిస్తుందని అన్నారు. అనంతరం దాదాపు 500 మంది ఆర్ఎస్ ఎస్ కార్యకర్తల తోటి పటాన్ చెరు పట్టణంలో పథ సంచాలన్ కార్యక్రమం చేపట్టారు.

# పోలియో చుక్కలు చిన్నారుల భవిష్యత్తుకి భరోసా

- బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం



**ఆందోల్ అక్టోబర్ 12 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజ కవర్గం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహి స్తున్న పల్స్ పోలియో జోగిపేట లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు అందరూ పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో లేని దేశంగా భారత దేశాని ఉంచడమే కాకుండా పిల్లల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వాల లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి



**అమీన్ పూర్, అక్టోబర్ 12, (సిరిన్యూస్)** రామచంద్ర పురం పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పట్టభద్రులు ఎమ్మెల్సీ చిన్న స్మైల్ అంజిరెడ్డి, బిజెపి పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉచితంగ పోలియో వ్యాక్సిని ఉచితంగా సరఫరా చేస్తుందని, అప్పుడే పుట్టిన పసిపాప నుండి 5 ఏండ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కల మందు వేయిస్తేనే ఆరోగ్యకర భారత్ సాకారం అవుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం ను అధికారులు బాధ్యత యుతంగ తీసు కోవాలన్నారు. కార్యక్రమం లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహాభిల్వం మొక్కను నాటిన గంగాధర మహాస్వామి



**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరి న్యూస్)** సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామం లో వెలసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం ఉద్యానవ నమందు మహా బిల్వ మొక్కను నాటడం జరిగిందని, ష.బ్ర.108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి అన్నారు. స్వామివారు మాట్లాడుతూ తంగడపల్లి జంగమయ్య గుట్ట క్షేత్రనాథుడైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మహాస్వామి వారికి బిల్వపత్రం అంటే ఎంతో ప్రీతికరము నిత్య పూజ కైకార్యములలో పూలతోపాటు పత్రిని కూడా స్వామివారికి సమర్పించడం ఆనవైతిగా ఉన్నదని తెలియజేశారు. అందులో భాగంగా గతంలో ఏకబిల్వము, త్రిబిల్వము మొక్కలు నాటడం జరిగిందని ప్రస్తుతం మహా బిల్వ మొక్కను నాటినట్టు తెలియజేశారు. బిల్వము ఎంతో పవిత్ర మైనటువంటిది శివుడికి అత్యంత ప్రీతికరమైనటువంటిది పూజారి కార్యక్ర మాలకే కాకుండా ఆయుర్వేదంలో కూడా యొక్క బిల్వ వృక్షం యొక్క ఆకులు గాని మారేడు కాయలు గాని ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు. ఆశ్రమ పరిధిలో 100 బిల్వ వృక్షాలు ఉన్నట్లు తెలియజేశారు. ఆశ్రమంలో విశేష మైనటువంటి కార్యక్రమాలలో లక్షబిల్వర్చన కార్యక్రమాలలో ఈ యొక్క బిల్వాని ఉపయోగిస్తున్నట్లు తెలియజేశారు. శివుడికి ఒక బిల్వపత్రాన్ని సమర్పిస్తే మూడు జన్మల్లో చేసినటువంటి పాపలన్నీ కూడా తొలుగుతాయని శాస్త్రవచనం. పుట్టినరోజు గాని వివాహ వార్షికోత్సవం రోజు గానీ ఒక బిల్వ మొక్కను నాటిన ట్లయితే ఏడు జన్మల్లో తెలిసి తెలవక్క చేసినటువంటి పాపాలన్నీ కూడా తొలిగేట టువంటి అవకాశం ఉంటుందని శాస్త్రవచనంగా స్వామీజీ తెలియజేశారు.